‘ నీచ రాజకీయాలు మానుకోవాలి ’

తాండూర్, ఏప్రిల్ 4 : బీఆర్ఎస్ నాయకులపై ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని తాండూర్ ఎంపీపీ పుసాల ప్రణయ్ కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, వైస్ ఎంపీపీ దాగం నారాయణ, పార్టీ నాయకుడు దత్తాత్రేయరావు, బీఆర్ఎస్ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ తాండూర్ మండల కమిటీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తిపై కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని తెలిపారు. రేచిని గ్రామపంచాయతీ పరిధిలోని బారెపల్లిలో 2007 సంవత్సరంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమి బాధ్యత రెవెన్యూ శాఖ దేనని, ఇందులో ఎలాంటి తప్పులేని దత్తుమూర్తిపై లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. భూమిని రెండేళ్ల క్రితం కూడా అప్పటి తహసీల్దార్ పల్లె ప్రకృతి వనం కోసం కేటాయించేందుకు సర్వే చేసిన విషయం రేచిని ప్రజలకు కూడా తెలుసని గుర్తు చేశారు. అక్కడ గతంలో ఇళ్ల స్థలాలిచ్చారని గుర్తించి ప్రయత్నాన్ని నిలిపివేశారని తెలిపారు. కొంతమంది కావాలనే దురుద్దేశంతో కావాలనే తప్పుడు ప్రచారం చేయడం, నిరసనలు చేయడం లాంటి వాటిని రెచ్చగొట్టే చర్యలుగా భావిస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ ఈ భూమి విషయంలో మా పార్టీ అధ్యక్షుడి తప్పుంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ వివాదాస్పద భూమి విషయంలో పూర్తి నిజాలను రెవెన్యూ అధికారులు ప్రజలకు తెలియజేయాలని కోరారు.

ఆశ్రమ నివాస వృద్ధుడికి అంత్యక్రియలు

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 4: మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న (ఆనందం నిలయం) వృద్ధాశ్రమంలో నివాసముంటున్న కాసిపేట మండలం సోమగూడేనికి చెందిన గడ్డం మల్లయ్య (80) గురువారం అనారోగ్య కారణాలతో మరణించాడని నిర్వాహకులు తెలిపారు. దహన సంస్కారాల కార్యక్రమాన్ని వారి బంధువులు, మాజీ సర్పంచ్ వేముల కృష్ణ సమక్షంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు వైర్మన్ కే భాస్కర్ రెడ్డి, స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ వీ.మధుసూదన్ రెడ్డి, కోశాధికారి కె సత్యపాల్ రెడ్డి, వృద్ధాశ్రమ ఇన్‌చార్జి సత్యనారాయణ రావు, ఆశ్రమ నిర్వాహకుడు సదానందం తదితరులు దహన సంస్కార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

ముత్యంపల్లి అడవిలో మంటలు

- మూడు రోజుల పాటు శ్రమించి అదుపులోకి తీసుకువచ్చిన ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది

కాసిపేట : ముత్యంపల్లి ఫారెస్ట్ సెక్షన్ పరిధిలో మంటలను ఆర్పుతున్న సిబ్బంది

కాసిపేట, ఏప్రిల్ 4 : కాసిపేట మండలంలోని ముత్యంపల్లి పారెస్ట్ సెక్షన్ పరిధితో పాటు కోనూర్ శివారులోని అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. మూడు రోజుల నుంచి ఆయా అటవీ ప్రాంతాల్లో వేర్వేరుగా మంటలు చెలరేగి వ్యాప్తి చెందడంతో వెంటనే ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు రోజులుగా మంటలను ఆర్పేందుకు డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణ అందరి బాధ్యతని, అటవీ ప్రాంతంలో నిబంధనలు పాటించాలని, అటవీ సమీపంలో అగ్గి పెట్టరాదని ప్రజలను అధికారులు కోరారు. అటవీ శివారు ప్రాంతాల్లో మంటలు చెలరేగితే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

యూనిఫాంలను నిర్దేశిత సమయానికి సిద్ధం చేయాలి

- అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్

మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్

మందమర్రి రూరల్, ఏప్రిల్ 4 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలను నిర్దేశిత సమయానికి సిద్ధం చేయాలని అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్ తెలిపారు. మందమర్రి మండలంలోని మండల మహిళా సమాఖ్య సిబ్బంది, సభ్యులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ వివరాలతో పాటు, విద్యార్థుల ఖాతాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ యూనిఫాం, విద్యార్థుల కొలతలు నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఏపీవో లలిత కుమారి, సీసీలు చారి, మోహన్, సునీత పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

కూలీలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

నెన్నెల,ఏప్రిల్4: ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక అక్షరాస్యతపై గురువారం మనీ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. కూలీలు తమ డబ్బును తీసుకునే క్రమంలో జాగ్రత వహించాలని కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, రవీందర్ సూచించారు. సెల్‌ఫోన్‌లకు లేని పోని మేసేజ్‌లు వస్తుంటాయని వాటిని పట్టించుకోవద్దన్నారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి పాస్‌వర్డులు, ఓటీపీలు అడిగితే చెప్పవద్దన్నారు. రుణాలను సకాలంలో చెల్లిస్తే వడ్డీ కూడా తక్కువగా ఉం టుందన్నారు. కార్యదర్శి సాగర్ , తోట శ్రీనివాస్, పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

- డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంతోష్

ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంతోష్

మందమర్రి రూరల్, ఏప్రిల్ 4: అడవుల్లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంతోష్ అన్నారు. గురువారం మందమర్రి మండలంలోని వెంకటాపూర్‌లో ఉపాధి హామీ కూలీలకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల సమీపంలోని గ్రామస్తులు ఎవరైనా సమీప అడవుల్లో నిప్పు పెట్టడం, జంతువులకు ఉచ్చులు పన్నడం, కరెంట్ తీగలను అమర్చడం అటవీ చట్టరీత్యా నేరమని వెల్లడించారు.అడవిని ఆనుకుని ఉన్న పంటపొలాల్లో గడ్డిని కాల్చడం నిషేధించినట్లు అధికారులు తెలిపారు. అడవుల్లోకి వెళ్లే పశువుల కాపర్లు తమ వెంట అగ్గిపెట్టెలను తీసుకెళ్లవద్దని అటవీ మార్గాల వెంబడి సిగరెట్లు, బీడీలను కాల్చడం నేరమని పేర్కొన్నారు. అడవిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు అటవీశాఖ తరపున ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.

కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న కార్యదర్శి తపాస్‌కుమార్

తాండూర్, ఏప్రిల్ 4 : తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో పనులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీలకు కార్యదర్శి తపాస్‌కుమార్ గురువారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలకు ఎండ తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించినట్లు తెలిపారు. వంద రోజుల పనిని కూలీలు సక్రమంగా నిర్వహించి లబ్ధిపొందాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయాన్నే పనులకు వెళ్లి వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని, నీళ్లు ఎక్కువగా తాగాలని, మధ్యాహ్న సమయంలో 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎట్టి పరిస్థితిలో బయటకు రావద్దని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే వెంట గొడుగు ఉంచుకోవాలని, తలకు క్యాప్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ రాజేశ్వరి, ఉపాధి హామీ కూలీలు, తదితరులున్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుమతి

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 4: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుమతి మాట్లాడుతూ చిన్న వయసులోనే రాజకీయ రంగంలో ఎదిగి సమాజంలో ఉన్న అంటరానితనాన్ని దూరం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు బాబూ జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివలీల, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రా మ్ ఆఫీసర్ వీ స్వప్న, యూనిట్- 2 ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.జ్యోతి, మెంబ ర్స్ టీ రమాదేవి, వీ దివ్య, కే.అంజలి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘మార్టిన్’ పూర్వ విద్యార్థినికి నంది అవార్డు

అవార్డు అందుకుంటున్న దీప్తి

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 4: సీసీసీ నస్పూర్ మార్టిన్ పాఠశాలలో పూర్వ విద్యార్థిని కుశనపెల్లి దీప్తికి నంది అవార్డు లభించింది. విద్యా రంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ఆమెను నంది అవార్డుకు ఎంపిక చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన నంది అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో సినీ కథ రచయిత, దర్శకుడు జేకే భార్గవి, సినీ రచయిత మల్లిక్, సినిమాటోగ్రాఫర్ అశోక్‌కుమార్, సెన్సార్ బోర్డు సభ్యులు దరువు ఎల్లన్న చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా దీప్తిని మార్టిన్ పాఠశాల డైరెక్టర్ సబిహ సుల్తానా, కరస్పాండెంట్ సయ్యద్ మీరాన్ ఇమ్రాన్, ప్రిన్సిపాల్ సయ్యద్ వసీంరాజా అభినందించారు.

బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందిస్తున్న బాల్య మిత్రులు

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 4: తమ బాల్యంలో కలిసి చదువుకున్న మిత్రుడి కుటుంబానికి మిత్రులంతా కలిసి ఆర్థిక సాయాన్ని అందించారు. మంచిర్యాల పట్టణం పాతమంచిర్యాల ప్రభుత్వ పాఠశాలలో 1985-86 సంవత్సరంలో ఏడోతరగతి చదువుకున్న వారిలో నాగమల్ల శ్రీనివాస్ మృతిచెందాడు. అతని కుమార్తె నాగరాణి వివాహం సందర్భంగా అతనితో కలిసి చదువుకున్న మిత్రులంతా కలిసి జమచేసిన రూ. 14వేలను వారి ఇంటికి వెళ్లి వివాహ ఖర్చులకోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి కిషన్, బొలిశెట్టి రాజన్న, రాయిలి మల్లేశ్, కల్లు రాజలింగు, రామగిరి శంకర్, కమటం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు .

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఢీకొన్న లారీ, బైక్

కన్నెపల్లి, ఏప్రిల్ 4 : కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ గ్రామ శివారులోని కల్వర్టు వద్ద గురువారం లారీ-బైక్ ఢీకొన్న ప్రమాదంలో యువకుడికి గాయాలయ్యాయి. దహెగాం నుంచి వస్తున్న లారీ జన్కాపూర్ నుంచి కన్నెపల్లి వైపునకు బైక్‌పై వస్తున్న యువకుడిని ఢీకొట్టింది. యువకుడికి గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ విషయంపై కన్నెపల్లి ఎస్ఐ గంగారామ్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందలేదని తెలిపారు.

15లోగా దరఖాస్తులు సమర్పించాలి

ఎదులాపురం, ఏప్రిల్ 4 : అత్యవసర సేవా శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఈ నెల 15వ తేదీలోగా ఉద్యోగుల వివరాలతో కూడిన దరఖాస్తు సమర్పించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం ఆయన ఛాంబర్‌లో సంబంధిత నోడల్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎసెన్షియల్ సర్వీస్ (ఏవీఈఎస్) ఉద్యోగులకు ఎలక్షన్ కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు వెసులుబాటు కల్పించినందున ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పార్లమెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే ఎసెన్షియల్ సర్వీస్ ఉద్యోగులు ఫారం 12డి తీసుకొని వాటిని నింపి సంబంధిత శాఖల నోడల్ అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో డీపీఆర్వో తిరుమల, డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, జిల్లా ట్రాన్‌పోర్టు అధికారి హరింద్ర కుమార్, డీఎస్‌వో కిరణ్‌కుమార్, డీఎం సుధారాణి, ఫైర్ అధికారి కేశవులు, స్టేషన్ ఫైర్ అధికారి శివాజీ, జనరల్ మేనేజర్ దేవదాస్, స్టేషన్ మాస్టర్, ఆర్టీసీ డీఎం కల్పన పాల్గొన్నారు.

మాలగాని మల్లన్న స్వామి ఆలయంలో చోరీ

- హుండీలో నగదు వెండి విగ్రహాల అపహరణ
- దండేపల్లిలో ట్రాలీ ఆటో చోరీ

దొంగలు ఎత్తుకెళ్లిన హుండీని పరిశీలిస్తున్న ఎస్ఐ స్వరూప్‌రాజ్

దండేపల్లి, ఏప్రిల్4: దండేపల్లి మండల కేంద్రంలోని మాలగాని మల్లన్న స్వామి ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. ఎస్ఐ స్వరూప్ రాజ్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...బుధవారం ఉదయం అర్చకుడు పూజల అనంతరం ఉదయం 10 గంటలకు గుడికి తాళం వేసి వెళ్లిపోయాడు. గురువారం అర్ధరాత్రి సమయంలో నానవేణి శ్రీకాంత్ గుడి వద్ద ఉన్న ఉత్సవాల సందర్భంగా వేసిన టెంట్ సామగ్రి తీసుకెళ్లడానికి రాగా గుడి తలుపులు పెకిలించి ఉన్నాయి. ఇదే విషయాన్ని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపాడు. హుండీలో ఉన్న నగదు, దేవుని గద్దె మీద ఉన్న వెండి ప్రతిమలు, నాగప్రతిమలు ఎత్తుకెళ్లారు. వీటి విలువ సుమారు రూ.18వేల వరకు ఉంటుందన్నారు. గొట్ల భూమన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దండేపల్లిలో ఆటో ట్రాలీ చోరీ...

దండేపల్లిలోని షేక్ హాజీకి చెందిన ఆటో ట్రాలీని గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.హాజీ అనే వ్యక్తి బుధవారం రాత్రి 8 గంటలకు ఆటో ట్రాలీని ఇంటి ముందు నిలిపి పడుకున్నాడు. తెల్లవారుజామున 6 గంటల ప్రాంతంలో లేచి చూసేసరికి ఆటో కనిపించకుండాపోయింది. గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు చేశాడు. ఆటో ట్రాలీ విలువ రూ.3.10లక్షలు ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కిరాణా షాపులో చోరీ కేసులో నలుగురి అరెస్ట్

నిందితులతో సీఐ అష్టలొద్దీన్, ఎస్ఐ ప్రసాద్

నెన్నెల, ఏప్రిల్4: మండలంలోని కోనంపేటలో దుర్గం రాజం కిరాణా షాపులో ఇటీవల దొంగతనం జరిగిందని ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి రూరల్ సీఐ అష్టలొద్దీన్, ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. మార్చి 24 న దుకాణంలో రాత్రి వేళ చొరబడి నగదు రూ.30 వేలు, బంగారం, సెల్‌ఫోన్‌లను ఎత్తుకెళ్లారు. దుకాణం యజమాని రాజం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును విచారణ చేపట్టారు. దొంగలించిన సెల్‌ఫోన్‌లో మరో సిమ్ వేయగా దాని ఆధారంగా వారిని గుర్తించి విచారణ చేయగా చేసిన నేరాన్ని అంగీకరించారు. మాడే సుగుణాకర్, దుర్గం రాజాబాబు, గొల్లపల్లి మల్లేశ్, రాంటెంకి బన్నీనఅరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.30వేలు, రెండు బంగారు ఉంగరాలు, సెల్‌ఫోన్ మొత్తం రూ.55వేల విలువైన సొమ్మును స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

బోరు వేయాల్సిందే..

గ్రంథాలయంలో బోర్‌వెల్ పైపును బయటకు లాగుతున్న మున్సిపల్ సిబ్బంది, పోటీ పరీక్షల అభ్యర్థులు

బెల్లంపల్లి, ఏప్రిల్ 4 :బెల్లంపల్లి శాఖ కాళోజీ గ్రంథాలయం ఆవరణలో నూతన బోరు వేయాల్సిందేనని మున్సిపల్ బోర్‌వెల్ విభాగం సిబ్బంది నిర్ధారించారు. ఈ నెల 2న గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రాహుల్‌కు బోర్‌వెల్ ఏర్పాటు, తదితర సమస్యలు పోటీ పరీక్షల వివరించారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గురువారం ఆవరణలో ఉన్న పాత బోర్‌వెల్‌ను పరిశీలించారు. సిబ్బందితో పాటుగా పోటీ పరీక్షల అభ్యర్థులు గంట పాటు శ్రమించి బోర్ మోటార్, పైపులను పైకి లాగి చూశారు. కొత్త బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని నిర్ధారించారు.

నిండిన మురుగు కాలువలు..దుర్వాసనతో ఇబ్బందులు..

పూడిక తీయక పోవడంతో చెత్తతో నిండి ఉన్న మురుగు కాలువ

బెల్లంపల్లి, ఏప్రిల్ 4 : మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు బెల్లంపల్లి బస్తీలో మురుగు కాలువలు నిండి పోయి దుర్వాసన వస్తున్నది. దీంతో బస్తీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బెల్లంపల్లి మార్కెట్ నుంచి చుట్టు పక్కల మండలాలకు వెళ్లే దారి పక్కనే ఉన్న వార్డులో మురుగు కాలువలు నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నది. బస్తీలో ఉండే ఇంటిగ్రేటేడ్ వసతి గృహం నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలతో పాటు, సెప్టిక్ ట్యాంక్ నిండిపోయి కూడా ఈ మురుగుకాలువల్లోకి వచ్చి చేరుతున్నది. దీంతో చుట్టు పక్కల ఇళ్లవారు తరచుగా తలుపులు మూసుకుని ఉండే దుస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సింగరేణి

శాంతిఖని గని కార్మికుడికి గాయాలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 4 : శాంతిఖనిగని లో ఉదయం మ్యాన్ రైడింగ్ చైర్ లిఫ్ట్‌లో జరిగిన ప్రమాదంలో కార్మికుడికి గాయాలయ్యాయి. ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే జనరల్ మజ్దూర్ గోడల శివకుమార్ మ్యాన్ రైడింగ్ చైర్ లిఫ్ట్ 47 కరువు స్టేషన్ నుంచి 43 లెవల్ చైర్ లిఫ్ట్ స్టేషన్‌కు వచ్చే క్రమంలో చైర్ జామ్ అయింది. చైర్ తీసే క్రమంలో కుడి చేతి మధ్య, ఉంగరం వేళ్లు అందులో ఇరుక్కపోయి వేళ్ల చివరి కొనలు తెగిపోయాయి. వెంటనే తోటి కార్మికులు బెల్లంపల్లి సింగరేణి ఏరియా దవాఖానకు తరలించారు.అక్కడి వైద్యుల సూచన మేరకు గోదావరిఖని దవాఖానకు తరలించారు.

సింగరేణి సీఎండీకి ఘన సన్మానం

సీఎండీని సన్మానిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

గోదావరిఖని, ఏప్రిల్ 4: సింగరేణిలో 2023లో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులు సాధించిన సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో సీఎండీ బలరాం నాయక్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సన్మానించారు. ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఎండీని కోరగా తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సింగరేణి మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు రావాలని అడగగా.. త్వరలోనే కొత్తగూడెం వీకే 7 గని, ఎల్లందు ఏరియాలోని ఎక్స్‌టెన్షన్ గని, తాడిచెర్ల 2 గనికి త్వరలోనే అనుమతి ఇచ్చే అవకాశం ఉందని, ఒడిశాలోని నైని ఓసీపీకి పర్మిషన్ వచ్చినా బొగ్గు తీసేందుకుకొన్ని అడ్డంకులు ఉన్న నేపథ్యంలో వాటిని కూడా త్వరలోనే అధిగమించి ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఖాళీలను అంతర్గతంగా అర్హులైన ఉద్యోగులతో ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేశామని తెలుపుతూ ఇంకా చాలా మంది చదువుకున్న ఉద్యోగులు టెక్నికల్‌గా కూడా అర్హత కలిగిన ఉద్యోగులు ఉన్నందున విండ్ పవర్, ఐడల్ పవర్, థర్మల్ పవర్, సోలార్ పవర్ జనరేషన్‌లు మన సంస్థ ద్వారానే చేపట్టికు శిక్షణ ఇచ్చి ఉద్యోగోన్నతులు కల్పించుకుందామని తెలిపారు. వైర్మన్‌ను కలిసిన వారిలో యూనియన్ నాయకులు మిర్యాల రంగయ్య, కే.సారయ్య, వైవీ రావు, వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, నర్సింగరావు ఉన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

అశోక్‌నగర్‌లో ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేస్తున్న సిబ్బంది

తాండూర్, ఏప్రిల్ 4 : తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అశోక్‌నగర్‌లో గురువారం ఇంటింటికీ ట్యాంకర్ నీటిని సరఫరా చేయించారు. అశోక్‌నగర్‌లోని మోటార్ కాలిపోవడంతో మరమ్మతులు చేపట్టారు. కాలనీ వాసుల నీటి ఇబ్బందులపై తాండూర్ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో పీ శ్రీనివాస్ స్పందించి గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్‌తో నీటి సరఫరా చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తపాస్‌కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపిల్ తోట సందర్శన

జోడెఘాట్‌లో విద్యార్థులతో అధ్యాపకులు, ప్రిన్సిపాల్

జైనథ్(బేల), ఏప్రిల్ 4 : బేలలోని కీర్తన డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర, చరిత్ర విద్యార్థులు గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం ధనోర గ్రామంలోని సేంద్రియ వ్యవసాయ క్షేత్రంలో ఆపిల్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ వృక్ష శాస్త్ర అధ్యాపకుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్ రావ్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఆపిల్ పంటల సాగు చాలా అరుదు అన్నారు. ఆపిల్‌తో పాటు వాటర్ ఆపిల్ ఇంకా అనేక పంటలను ఇక్కడ సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. యువకులు కొత్త పంటలు సాగు చేసి ఆదర్శంగా నిలవాలన్నారు. అదేవిధంగా చరిత్ర విద్యార్థులు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడెఘాట్ లోని కుమ్రం భీం సమాధి, మ్యూజియం సందర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గేడం ప్రవీణ్, సీనియర్ అధ్యాపకులు అమోల్, సంజీవ్, బిందు, సౌందర్య, హెర్బరియం కీపర్ అర్చన పాల్గొన్నారు.

బెల్లంపల్లి అబ్బాయి..లండన్ అమ్మాయి !

- మూడుముళ్ల బంధంతో ఒక్కటైన జంట

బెల్లంపల్లిలో పెళ్లిపీటలపై ఒక్కటైన కర్రె రాజు, డయానా

బెల్లంపల్లిరూరల్, ఏప్రిల్ 4 : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అబ్బాయి.. లండన్ అమ్మాయి ప్రేమ పెళ్లితో గురువారం ఒక్కటయ్యారు. భారతీయ సంప్రదాయం ప్రకారం పెద్దల సమక్షంలో మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. పాతబెల్లంపల్లి గ్రామానికి చెందిన సింగర